www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:42 ఆదివారం, 03.12. 2023



## తెలంగాణ ఎన్నికల కౌంటింగ్ పార్టీ నేతలకు రాహుల్ సూచనలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో దిల్లీ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. తెలంగాణ నేతలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాలు దాటి బయటకు రావొద్దని, ఏఐసీసీ పరిశీలకులు కూడా కేటాయించిన కౌంటింగ్ కేంద్రాల వద్దే ఉండాలని తెలిపారు. ఇబ్బందులు ఉంటే రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. తొలుత హైదరాబాద్ రావాలని కొందరు అభ్యర్థులకు చెప్పినప్పటికీ వారిని హైదరాబాద్ రావొద్దని పీసీసీ నేతలు తెలిపారు. శనివారం రాత్రి 11.30గంటలకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హైదరాబాద్ చేరుకోనున్నారు. ఆదివారం తాజ్‌కృష్ణ హోటల్ నుంచి కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం మరికొందరు ఏఐసీసీ నేతలు రాష్ట్రానికి రానున్నారు.

# లీడర్ల భవిష్యత్ తేలేది నేడే



- ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ
- ఉదయం 8 నుంచి కౌంటింగ్ ప్రారంభం
- మొదటగా పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు
- ఉదయం 10 నుంచి రౌండ్ల వారీగా ఫలితాలు
- మధ్యాహ్నం కల్లా విజేతలపై క్లారిటీ వచ్చే అవకాశం
- రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు
- సెగ్మెంట్ కు 14 చొప్పున 1,766 టేబుళ్ల ఏర్పాటు
- 40 కంపెనీల కేంద్ర బలగాలతో మూడంచెల భద్రత
- హైదరాబాద్‌లో 14 చోట్ల కౌంటింగ్

**ప్రతి 20 నిమిషాలకు ఒక రౌండ్ పూర్తి**

తెలంగాణలో మొత్తం ఓట్ల సంఖ్య 3,26,02,793 కాగా అందులో 2,32,59,256 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,290 మంది అభ్యర్థుల భవితవ్యం తెలనుంది. ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుల్స్, 500 పోస్టల్ ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేశారు. ఈసారి 1.80 లక్షల మంది పోస్టల్ ఓటింగ్ వేశారు. ప్రతి టేబుల్ కు అయిదుగురు ఉంటారు. ఉదయం 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు వెలువడుతాయి. ఈవీఎంల ఓట్ల లెక్కింపు మొదలైన ప్రతి 20 నిమిషాలకు ఒక రౌండ్ పూర్తయ్యే అవకాశం ఉంది.

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఉత్కంఠ నేడు వీడనుంది. నెల రోజులపాటు విస్తృత ప్రచారం చేసిన నాయకుల భవితవ్యం రేపు బయటపడనుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవనుంది. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగా మారిన క్రమంలో అధికార బీఆర్ఎస్ మళ్లీ అధికారాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌తో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్.. ఎగ్జామ్ పోల్స్ తమకు శుభవార్తను అందిస్తాయని ఆశ భావం వ్యక్తంచేస్తోంది. ఈ ఉత్కంఠ భరితమైన పోరుకు సర్వం సిద్ధమైంది. ప్రతి నియోజకవర్గంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అనంతరం అరగంట తర్వాత ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు.

**మునుగోడులో అత్యధికం**

కౌంటింగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో 14 చోట్ల కౌంటింగ్ జరుగుతుంది. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ పోస్టల్ ఓట్ల కౌంటింగ్.. ఎనిమిదిన్నర నుంచి ఈవీఎంల లెక్కింపు ఉంటుంది. తెలంగాణలో మొత్తం 71.06శాతం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం పోలింగ్ నమోదు కాగా.. యాకుత్‌పురాలో అత్యల్పంగా 39.6శాతం పోలింగ్ నమోదైంది.

**మధ్యాహ్నం 12 గంటల కల్లా తొలి ఫలితం**

మధ్యాహ్నం 12 గంటల కల్లా చార్మినార్ సెగ్మెంట్ ఫలితం వెలువడనుంది. మిగతా నియోజకవర్గాల ఫలితాలపై మధ్యాహ్నం ఒంటి గంటకల్లా క్లారిటీ రానుంది. కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, పఠానచెరు నియోజకవర్గాల్లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న కారణంగా 20 టేబుల్స్ ఏర్పాటు చేయగా.. జేంద్రనగర్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం, మేడ్చల్ నియోజకవర్గాల్లో కౌంటింగ్ కేంద్రాల్లో 28 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఈసారి 1.80 లక్షల మంది పోస్టల్ ఓటింగ్ వేశారు. తెలంగాణ అంతటా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఆయా పార్టీ ఏజెంట్ల మధ్యనే ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కి తరలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుంది.

**పోలీస్ శాఖ హై అలెర్ట్**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఎన్నికల కమిషన్ అంతా సిద్ధం చేసింది. మరోవైపు ఓట్ల లెక్కింపు సందర్భంగా హైఅలర్ట్ ప్రకటించింది రాష్ట్ర పోలీస్ శాఖ. ఓట్ల లెక్కింపు సందర్భంగా తెలంగాణ డీజీపీ అంజనీకుమార్ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాజకీయ పార్టీలు, అభ్యర్థుల మధ్య ఎలాంటి గొడవలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు.



## ఆఫర్డబుల్ నుంచి ఆల్ట్రా లగ్జరీ వరకు

..మిగతా 3 లో

- హైదరాబాద్ వేదికగా అన్ని వర్గాలకు అనువైన ఇండ్లు
- రెండేళ్లలో భారీగా పెరిగిన మల్టీ సెగ్మెంట్ ప్రాజెక్టుల లభ్యత
- విలాసవంతమైన గృహ విక్రయాల్లో అగ్రస్థానంలో మహానగరం




..మిగతా 2 లో

## కేసీఆర్ ప్యాకప్ టైం వచ్చింది

- కాంగ్రెస్ లో సీఎం ఎవరనేది ఆ పార్టీ నేతలు తేల్చుకుంటారు
- బీజేపీ నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలి
- వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల.. సీఎంకు సూట్ కేసు గిఫ్ట్



..మిగతా 2 లో

## పార్టీ అభ్యర్థులను కొనేందుకు కుట్రలు

- స్వయంగా కేసీఆరే సంప్రదించారు
- క్యాంపులకు తరలించే అవసరం రాదు
- కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్



## కౌంటింగ్ సెంటర్ల బయట గట్టి నిఘా

- జనాలు గుమిగూడకుండా చర్యలు
- చివరి రౌండ్ టైమ్ లో బీ అలర్ట్
- డీజీపీ అంజనీ కుమార్ యాదవ్

..మిగతా 5 లో



## కామారెడ్డిలో 19, గజ్వేల్‌లో 23 రౌండ్లలో లెక్కింపు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**

అసెంబ్లీ ఎన్నికల్లో అందరి దృష్టి ఆకర్షించిన నియోజకవర్గాలు గజ్వేల్, కామారెడ్డి. ఈ రెండు చోట్ల సీఎం కేసీఆర్ పోటీ చేయడంతో ప్రాధాన్యత ఏర్పడింది. కామారెడ్డిలో మొత్తం 2,52,460 ఓట్లు ఉండగా.. 1,90,811 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 14 టేబుళ్లలో మొత్తం 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం 2,74,654 మంది ఓటర్లు ఉండగా... 2,31,086 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,36,625 మంది ఓట్లు ఉండగా.. 1,93,940 ఓట్లు పోలయ్యాయి. కొడంగల్‌లో 14 టేబుళ్లు ద్వారా 20 రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయనున్నారు.

## రాజీనామాలు సమర్పించేందుకే కేబినెట్ భేటీ

- ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలి
- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్కు కుట్ర
- ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోకూడదు
- ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఆపిన రైతుబంధు డబ్బుల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం నచ్చిన గుత్తేదార్లకు రూ.6 వేల కోట్ల వరకు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. అలాగే అసైన్డ్ భూముల రికార్డులను సైతం మార్చేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోకుండా చూడాలని ఈసీని కోరినట్లు ఉత్తమ్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మధుయాస్కీ, అంజన్ కుమార్ యాదవ్, పొంగులేటి శ్రీనివాస్ యాదవ్, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు సీఈవో వికాస్రాజ్ను కలిశారు. హైదరాబాద్లో అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్కు కుట్ర జరుగుతోందని ఫిర్యాదు చేశారు. అసైన్డ్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేస్తున్నారని సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలని, రైతుబంధు నిధులను గుత్తేదార్లకు చెల్లించకుండా చూడాలని మొత్తం 4 అంశాలపై కాంగ్రెస్ నేతలు వికాస్రాజ్కు కంప్లైంట్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్కుమార్రెడ్డి రైతుబంధు నిధుల్లోంచి నచ్చిన గుత్తేదార్లకు రూ.6 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అసైన్డ్ భూముల రికార్డులు మార్చేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఈ ప్రభుత్వం ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోకూడదన్న ఆయన ఈ మేరకు ఎన్నికల కమిషన్ను కోరామని స్పష్టం చేశారు. రాజీనామా సమర్పించేందుకే కేబినెట్ భేటీ: ఈ క్రమంలోనే రేపు గెలుపు ధ్రువపత్రాలను తమ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు తీసుకుంటారని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్వోలకు ఆదేశాలు ఇవ్వాలని సీఈవోను కోరామని తెలిపారు. ఈ నెల 4న కేసీఆర్ కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.



# పార్టీ అభ్యర్థులను కొనేందుకు కుట్రలు

- స్వయంగా కేసీఆరే సంప్రదించారు
- క్యాంపులకు తరలించే అవసరం రాదు
- కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా అధికారంలోకి వస్తోందని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలపై ఆయన బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ''కాంగ్రెస్ అభ్యర్థులను ట్రాప్ చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. ఆయన స్వయంగా సంప్రదించినట్లు మా పార్టీ అభ్యర్థులు చెప్పారు. గెలిచిన వారిని క్యాంపులకు తరలించే అవసరం రాదు'' అని డీకే తెలిపారు. మరోవైపు 119 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం 49 కేంద్రాలను కేంద్ర ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. 113 నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు 14 టేబుళ్ల ద్వారా జరుగనుంది. 500లకు పైగా పోలింగ్ కేంద్రాలున్న 6 నియోజకవర్గాల్లో 28 టేబుళ్లను ఏర్పాటు చేయనున్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది.



# ఇంటిలిజెన్స్ అదుపులో నలుగురు మావోయిస్టులు

**మంచిర్యాల, విశాల భారతి:** ఇందారం గ్రామ సమీపంలోని ఒకరి ఇంటిలో ఉన్న నలుగురు మావోయిస్టులను ఎస్బిఐ నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. గత ఆరు నెలల నుంచి నలుగురు మావోయిస్టులు మంచిర్యాల జిల్లాలో సంచరిస్తున్నట్టుగా నిగా వర్గాలు అనుమానించాయి. శనివారం ఇందారం ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఒక మాజీ మావోయిస్టు ఇంటిలో వారు ఉన్న విషయాన్ని తెలుసుకున్న నిఘా వర్గాలు ఆ ఇంటిని చుట్టిముట్టాయి. నలుగురి వద్ద ఆయుధాలు ఉన్నావా, లేదా అనే విషయం ఇంకా నిఘా వర్గాలకు స్పష్టం కాలేదు. స్థానిక పోలీస్ బలగాలు కూడా ఆ ఇంటికి చేరుకుంటున్నాయి. నలుగురు మావోయిస్టులు లొంగిపోని నేపథ్యంలో ఎదురుకాల్పులు జరగడానికి అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. వారోత్సవాల నేపథ్యంలోనే మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోడానికే వచ్చినట్టు తెలుస్తోంది. స్థావరం పొందిన నలుగురు మావోయిస్టుల హోదా కూడా తెలియాల్సి ఉంది.

# పోలీసులు బీ అలర్ట్



డీజీపీ అంజనీకుమార్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** అన్ని యూనిట్ల పోలీసు బాసులతో టెలీ కాన్ఫరెన్స్ అన్ని కౌంటింగ్‌కేంద్రాల వద్ద అగ్నిమాపక సిబ్బంది కౌంటింగ్‌నేపథ్యంలో శాంతి భద్రతల పరిస్థితికి విఘాతం కలగకుండా పకడ్బంధీ చర్యలు చేపట్టాలని డీజీపీ అంజనీకుమార్‌సూచించారు. ఏ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా ఇన్నాళ్లూ పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతుందని అన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా 49 సెంటర్లలో ఓట్ల లెక్కింపు జరుగనున్న నేపథ్యంలో ఆయా కమిషనరేట్ల కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో శనివారం ఉదయం డీజీపీ అంజనీకుమార్‌టెలీ కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కౌంటింగ్‌కేంద్రాల వద్ద పరిస్థితిని ఆయా యూనిట్ల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆయా పార్టీల కార్యకర్తలు కౌంటింగ్‌సెంటర్ల వద్ద పెద్ద సంఖ్యలో గుమిగూడే అవకాశాలు ఉంటాయన్నారు. లెక్కింపు చివరి దశకు చేరుకునే సమయంలో విజయం దిశగా సాగుతున్న అభ్యర్థులకు చెందిన అనుచరులు, ఓటమి పాలు కానున్న వారి కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్ద సంఖ్యలో గుమిగూడకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. స్పెషల్ బ్రాంచ్‌సిబ్బందిని రంగంలోకి దింపి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలన్నారు. అవసరమనుకున్న పక్షంలో మొబైల్‌యూనిట్ల సంఖ్యను పెంచాలని సూచించారు. కౌంటింగ్‌పూర్తయిన తరువాత గెలిచిన, ఓడిన పార్టీలకు చెందిన వారు ప్రత్యర్థుల ఆస్తులపై దాడులు చేయటానికి అవకాశాలు ఉంటాయన్నారు. అప్పుడు రోడ్ల పక్కన ఉండే భవన నిర్మాణ సామాగ్రి వారికి ఆయుధాలుగా మారే ముప్పు పొంచి ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ సామాగ్రి అందుబాటులో లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షేత్రస్థాయిలో పనిచేసిన పోలీసుల కృషిని అభినందించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని కౌంటింగ్‌రోజున కూడా విధులు నిర్వర్తనలో అలుర్ట్‌గా ఉండాలని చెప్పారు.

**అన్ని కేంద్రాల్లో...**

ఇక, కౌంటింగ్‌జరుగనున్న 49 కేంద్రాల వద్ద అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే చర్యలు తీసుకోవటానికి ఫైరింజన్లు, ఫైర్ ఎస్టింగ్విషర్లు, సిబ్బందిని మోహరించనున్నట్టు అగ్నిమాపక శాఖ డీజీపీ నాగిరెడ్డి తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రారంభం కావటానికి గంట ముందే సిబ్బంది ఆయా కౌంటింగ్‌కేంద్రాల వద్దకు చేరుకుంటారన్నారు. లెక్కింపు పూర్తయ్యే వరకు ఆయా కౌంటింగ్‌సెంటర్ల వద్దనే విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.

# కిషన్ రెడ్డికి యూఎస్ ప్రెసిడెన్షియల్

గోల్డ్ మెడలియన్ అవార్డు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అత్యున్నత పురస్కారం దక్కింది. యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెన్షియల్ గోల్డ్ మెడలియన్ అవార్డును ఆయన అందుకున్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కిషన్ రెడ్డికి ఈ అవార్డును యూఎస్ ప్రతినిధులు అందజేశారు. పర్యాటక రంగాన్ని, సంస్కృతిని ప్రోత్సహించడంతో దేశఖ్యాతి యూఎస్ వరకే కాకుండా గ్లోబల్ వైడ్ గా వ్యాపించిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారని ఆ దేశ ప్రతినిధులు వివరించారు. అంతేకాకుండా ఈశాన్య రాష్ట్రాల అభి



వృద్ధికి ఆయన చేసిన సేవలకు గాను కిషన్ రెడ్డికి ఈ పురస్కారాన్ని అందించినట్లు స్పష్టంచేశారు. ఇదిలా ఉండగా యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెన్షియల్ గోల్డ్ మెడలియన్ అవార్డు అందుకున్న తొలి భారతీయ రాజకీయ నేతగా కిషన్ రెడ్డి నిలిచారు.

# కేసీఆర్ ప్యాకప్ టైంవచ్చింది

- కాంగ్రెస్ లో సీఎం ఎవరనేది ఆ పార్టీ నేతలు తేల్చుకుంటారు
- బీజేపీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి
- వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల
- సీఎంకు సూట్ కేసు గిఫ్ట్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**
ఎగ్జిట్ పోల్స్ తెలంగాణ ప్రజల ఎక్సాక్ట్ పల్స్ కావాలని కోరుకుంటున్నానని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్యాకప్ చేసుకునే టైం వచ్చిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ షర్మిల అన్నారు. అందుకే కేసీఆర్ కు ఒక గిఫ్ట్ గా పంపిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసీఆర్ పాలనకు ఎండ్ కార్డ్ పడబోతుందని, ముఖ్యమంత్రికి 'తెలంగాణ పీపుల్ సే బై.. బై.. కేసీఆర్..' పేరిట సూట్ కేసును షర్మిల పంపారు. లోటస్ పాండ్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదివారంతో కేసీఆర్ అవినీతి, అక్రమ, నియంతృత్వ పాలన పోవాలని కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇది మరో విమోచన దినోత్సవం కావాలని ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పదేండ్లలో ప్రజలను మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ అని ఆమె విమర్శలు చేశారు. కేసీఆర్ ఎలాంటి జిమ్మిక్కులకు పాల్పడకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును తూచ తప్పకుండా పాటించాలన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి అంటూ మండిపడ్డారు. తాను పార్టీ పెట్టిన నాటి నుంచి కేసీఆర్ అవినీతి, నియంతృత్వ పాలనపై పోరాడానని ఆమె పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర వల్ల కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని, కర్ణాటక ఎన్నికల్లో ఇది చూశామన్నారు. తమకు కేసీఆర్ ను కొట్టే అవకాశం రాకపోయినా కాంగ్రెస్ కు వచ్చిన అవకాశం కోసం తమ




పూర్తి మద్దతు కాంగ్రెస్ కు ఇచ్చామని ఆమె చెప్పారు. కర్నాటక ఎన్నికల్లో 71 మంది ఎమ్మెల్యేలు పదివేల మెజార్టీతో గెలిచారని, 10 వేల మెజార్టీ అయినా ప్రతి ఓటు ముఖ్యం కాబట్టి. తాము పోటీ నుంచి తప్పుకున్నట్లు తెలిపారు. ఒక వేళ తాము బరిలో ఉండి ఉంటే.. కనీసం 5,000 ఓట్లు చీల్చినా అది కేసీఆర్ ను ఢీకొట్టే పార్టీకి నష్టం చేకూరుస్తుందని, అందుకే ముఖ్యమంత్రిని ఓడించాలని తాము బరిలో నుంచి తప్పుకుని కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చినట్లు వెల్లడించారు. తమ పార్టీ పొలిటికల్ గా సూసైడ్ చేసుకున్నట్లే అని తెలిసి కూడా ప్రజల కోసం మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా కాంగ్రెస్ కు తాను సపోర్ట్ చేసినప్పుడు.. తమ పార్టీ నేతలు తనపై తిరుగుబాటు చేశారని, దూషించారని, అయినా తాను భరించానని షర్మిల వెల్లడించారు. తనను దూషించిన వారంతా సీఎం కేసీఆర్ పాలన నచ్చక తన పార్టీలో చేరారని, ఎన్నికల బరిలో లేకపోవడంతో మళ్ళీ ఆయన వద్దకే వెళ్లారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయనంత మాత్రాన ఇన్నేండ్లు తిట్టిన వ్యక్తితో, ఆ పార్టీలో మళ్లీ ఎలా కలిసి ఉండగలరని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంలో తాను బాధపడినట్లు చెప్పారు. బీఆర్ఎస్ లో చేరినవారంతా వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్లే అవుతుందని ఆమె పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఈ విషయం తెలంగాణ ప్రజలకు కూడా అర్థమైందని షర్మిల అన్నారు.

కేసీఆర్ అవినీతిపై ఢిల్లీ వెళ్లి మరీ ఫిర్యాదు చేసినా ఒక్క యాక్షన్ కూడా తీసుకోలేదని ఆమె విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తోడుదొంగలుగా ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఏ స్కీం తీసుకొచ్చినా అందులో స్కామ్ చేస్తారని స్వయంగా మోడీ ఆరోపించారని ఆమె గుర్తుచేశారు. అలాగే కేసీఆర్ ను మించిన కరప్ట్ పొలిటీషియన్ దేశంలోనే లేరని అమిత్ షా విమర్శలు చేశారన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి లేకపోతే విచారణ చేపట్టాలని కోరినా ఎందుకు యాక్షన్ తీసుకోలేదో సమాధానం చెప్పాలని షర్మిల ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటి కాకపోతే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వకుండా ఉండాలన్నారు. బీజేపీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం ఇప్పుడు వచ్చిందని ఆమె చెప్పారు. కేసీఆర్ నైజం ఎమ్మెల్యేలను కొనడమని, అయినా కొనుగోలు చేయకుండా ఫలితాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును రిఫరాండంగా స్వీకరించి వెళ్లిపోవాలన్నారు. పదేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ 45 మంది నేతలను కొన్నాడని షర్మిల వివరించారు. అందులో 40 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, 1 ఎంపీని కొన్నారన్నారు. 2014లో టీడీపీ నుంచి 12 మంది ఎమ్మెల్యేలను, కాంగ్రెస్ నుంచి ఏడుగురిని, వైసీపీ నుంచి ముగ్గురిని, బీఎస్పీ నుంచి ఇద్దరు, సీపీఐ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలను కేసీఆర్ కొనుగోలు చేశారని ఆమె తెలిపారు. 2018లో కాంగ్రెస్ నుంచి 12 మంది ఎమ్మెల్యేలను, టీడీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలను కేసీఆర్ కొన్నారని విమర్శలు చేశారు. అయితే ఈసారి బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేయొద్దని ఆమె కేసీఆర్ ను కోరారు. గతంలో రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల ఇష్యూ రేవంత్ రెడ్డిది అని చూడటం లేదని, కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావొద్దనే కాంగ్రెస్ కు మద్దతిచ్చినట్లు స్పష్టంచేశారు. ఆ పార్టీలో ముఖ్యమంత్రి ఎవరన్న అంశంపైనా ఆమె క్లారిటీ ఇచ్చారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆర్మీలో పనిచేసిన వ్యక్తి అని, ఫెయిర్ మ్యాన్ అంటూ కొనియాడారు. అలాగే భట్టి దళితుడని, పాదయాత్ర చేశారని, ఇతర నేతల్లాగా కార్లలో తిరగలేదని ఆమె వివరించారు. వారే కాకుండా కాంగ్రెస్ లో క్రెడిబిలిటీ ఉన్న నేతలు చాలా మంది ఉన్నారని, అయితే ఎవరు ముఖ్యమంత్రి కావాలన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తుందని షర్మిల తెలిపారు.

# మావోయిస్టు ప్రాంతాల్లో హై అలర్ట్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :**
మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మరోసారి పోలీసు ఉన్నతాధికారులు హై అలర్ట్‌ను ప్రకటించారు. పీపుల్స్‌లిబరేషన్‌గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు మొదలు కావటం, ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్రం దంతేవాడ జిల్లా బార్మ్యార్‌పల్లి గ్రామ సమీపంలో పోలీసులను టార్గెట్ చేసి మావోయిస్టులు ఐఈడీ బాంబును పేల్చటం, బోదలీ, మాల్వాహీ రహదారిలో భద్రత బలగాలు మరో ఐఈడీ బాంబును నిర్వీర్యం చేయటం, మంచిర్యాల జిల్లా ఇందారం గ్రామ సమీపంలో ఇద్దరు మావోయిస్టులు పట్టుబడటంతో మరింత అప్రమత్తంగా ఉండాలంటూ క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బందికి సూచనలు అందచేశారు. ఈ క్రమంలో భద్రతా బలగాలు కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి. మావోయిస్టుల కదలికలను పసిగట్టేందుకు డ్రోన్‌కెమెరాలను రంగంలోకి దింపాయి.

అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునివ్వటంతోపాటు యాక్షన్‌టీములు రంగంలోకి దిగాయని మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా జయశంకర్‌భూపాలపల్లి, భద్రాచలం, ములుగు తదితర ప్రాంతాలు ఉద్రిక్తతతో అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఇక, పీపుల్స్ లిబరేషన్‌గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు శనివారం మొదలయ్యాయి. ఇవి ఈనెల 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లోనే మావోయిస్టులు ఛత్తీస్ ఘడ్‌రాష్ట్రం దంతేవాడ జిల్లా బార్మ్యారుపల్లి గ్రామ సమీపంలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని ఓ ఐఈడీ బాంబును పేల్చారు. దీంట్లో ఇద్దరు జవాన్లతోపాటు ఓ జర్నలిస్టుకు గాయాలయ్యాయి. కాగా, ఛత్తీస్ ఘడ్‌రాష్ట్రంలోనే బోదలీ, మాల్వాహీ రహదారిలో మరో ఐఈడీ బాంబును కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలు గుర్తించాయి. వెంటనే బాంబ్‌డిస్పోజల్‌స్క్వాడ్‌సిబ్బందిని పిలిపించి దానిని నిర్వీర్యం చేశాయి. ఇక, మంచిర్యాల జిల్లా ఇందారం గ్రామానికి అనుబంధ గ్రామంగా ఉన్న ఖాసీంపల్లిలో శనివారం పోలీసులు ఇద్దరు మావోయిస్టులను అరెస్టు చేశారు. వీరి నుంచి కరపత్రాలతోపాటు డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ అన్ని పరిణామాల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలంటూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న బలగాలను పోలీసు ఉన్నతాధికారులు అలర్ట్ చేశారు. కూంబింగ్‌ను ముమ్మరం చేయటంతోపాటు ఆయా గ్రామాల్లో ఎవరైనా కొత్తవారు ఉన్నారా? అన్న వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని క్షుణ్నంగా విచారించాలని తెలియచేశారు. వాహనాల తనిఖీలను కూడా ముమ్మరం చేయాలని సూచించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలు విస్తృతస్థాయిలో గాలింపును చేపట్టాయి. ప్రధానంగా మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హార్, కాటారం, చర్ల మండలాల పరిధుల్లోని అటవీ ప్రాంతాలపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించారు. మావోయిస్టుల కదలికలను పసిగట్టేందుకు డ్రోన్‌కెమెరాలను కూడా ఉపయోగిస్తున్నారు.



# శ్రీనివాస్ గౌడ్ ను అరెస్ట్ చేయండి

- ఆయన కౌంటింగ్ సజావుగా జరగనివ్వడు
- పోలింగ్ జరిగినప్పటి నుంచి కాంగ్రెస్ పై దాడులు
- మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తమ నాయకులపై దాడులకు పాల్పడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై కేసు నమోదు చేయాలని మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. మాజీ పీఆర్‌టీయూ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డిపై మంత్రి సోదరుడు అకారణంగా దాడి చేశాడంటూ గ్రామీణ పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో హైదరాబాద్‌రాయచూర్ ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలింగ్ జరిగినప్పటి నుంచి కాంగ్రెస్ నేతలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. తమపై జరుగుతున్న దాడులపై పోలీసులు స్పందించడం లేదంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై కేసు నమోదు చేసే వరకు నిరసన విరమించేది లేదని కాంగ్రెస్ నేతలు రోడ్డుపైనే బైఠాయించారు. ఘటనపై కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ దౌర్జన్యం చేయిస్తున్నారని.. ఆయనను ముందస్తు అరెస్టు చేయకపోతే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగదని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అడ్డగోలుగా బదిలీలు

- అసైన్డ్ భూముల రికార్డులు మార్పులు
- ఎంక్వైరీ చేయాలి
- సీఈవో వికాస్ రాజ్ కు వినతి పత్రం
- ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** రైతు బంధు పైసలు కాంట్రాక్టర్లకు మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..సుమారు ఆరు వేల కోట్లను అక్రమ పద్ధతిలో కాంట్రాక్టర్లకు బదిలీ చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఆదేశాలతోనే చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ దుర్వినియోగానికి అడ్డు అదుపు లేదన్నారు. అంతేగాక హైదరాబాద్ చుట్టూ ఉన్న అసైన్డ్ భూములు ధరణి పోర్టల్ లో తారుమారు చేస్తున్నారన్నారు. మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ అమలులో ఉన్నందున ఈసీ రైతు బంధు పంపిణీకి బ్రేకులు వేసిందన్నారు. ఇదే అదనుగా కేసీఆర్ కమీషన్ల కోసం ఆయన సన్నిహిత కాంట్రాక్టర్లకు నిధులు బదిలీ చేస్తున్నారన్నారు. ఆర్డర్ ప్రకారం కాకుండా, సొంత కాంట్రాక్టర్లకు బిల్లులు వే



స్తున్నారన్నారు. ఇక రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని వేలాది అసైన్డ్ భూములను కేసీఆర్ కుటుంబ సన్నిహితుల పేర్లలోకి మార్చుకుంటున్నారన్నారు. ఎంసీసీ సమయంలో అధికారం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఈవోని కోరామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని, ఎలాంటి సందేహాలు లేవని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మధుయాష్కీ గౌడ్, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులకు న్యాయానికి మధ్య జరిగిన పోరాటం

- అంతిమంగా న్యాయం గెలవబోతుంది
- మైనంపల్లి హన్మంతరావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు ధీమా వ్యక్తం చేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యత పేదలకే ఇస్తామన్నారు. హస్తం గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 70కి పైగా సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని మైనంపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్లో డబ్బుల రాజకీయాలు లేకుండా ఉండాలని లక్ష్మీనరసింహ స్వామిని కోరుకున్నానన్నారు. దశాబ్ద కాలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ వచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక



లు డబ్బులకు న్యాయానికి మధ్య జరిగిన పోరాటంగా అభివర్ణించారు. పోరాటంలో అంతిమంగా న్యాయం గెలవబోతుందన్నారు. డబ్బుల రాజకీయం పోయి పేదలు కూడా రాజకీయాల్లో ఎదగాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఎగ్జిట్ పోల్స్‌కు ఎగ్జాట్ పోల్స్‌కు చాలా తేడా ఉంటుంది

- 1000 శాతం అధికారం బీఆర్ఎస్దే
- సభాపతి పోచారం శ్రీనివాస్రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ 70 నుంచి 75 సీట్లు గెలిచి అధికారంలోకి వస్తుందని సభాపతి పోచారం శ్రీనివాస్రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మూడోసారి సీఎం కాబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 1000 శాతం బీఆర్ఎస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఈ క్రమంలోనే ఎగ్జిట్ పోల్స్కు ఎగ్జాట్ పోల్స్కు చాలా తేడా ఉంటుందని పేర్కొన్నారు. డబ్బులు ఇచ్చి, అభివృద్ధి చేసే ప్రభుత్వం వైపే ప్రజలు మొగ్గు చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీకి 10లోపే సీట్లు వస్తాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాకపోతే అమలవుతున్న పథకాలన్నీ ఆగిపోతాయని పోచారం ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు అమలు చేయలేరని తెలిపారు. రాష్ట్రంలో పథకాలు అమలు కావొద్దని ఎవ్వరూ కోరుకోరని అన్నారు. ప్రజలు మూడోసారి బీఆర్ఎస్కు పట్టం కట్టబోతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యంత మెజారిటితో గెలుస్తామని తెలిపారు.







# ఆఫర్డబుల్ నుంచి ఆల్ట్రా లగ్జరీ వరకు

- హైదరాబాద్ వేదికగా అన్ని వర్గాలకు అనువైన ఇండ్లు
- రెండేళ్లలో భారీగా పెరిగిన మల్టీ సెగ్మెంట్ ప్రాజెక్టుల లభ్యత
- విలాసవంతమైన గృహ విక్రయాల్లో అగ్రస్థానంలో మహానగరం

నేటితో ఎన్నికల హడావుడి ముగియనుంది. ఇక అధికారంలోకి వచ్చే పార్టీ విషయాన్ని పక్కనపెడితే... మూడు నెలలుగా స్తబ్ధుగా ఉన్న రియల్ మార్కెట్‌పై అందరి దృష్టి పడనుంది. మెరుగైన మౌలిక వసతులు, అంతర్జాతీయ కంపెనీల కార్యాకలాపాలతో గడిచిన ఈ రంగంలో టాక్ ఆఫ్ ద సిటీగా నిలిచి, అమ్మకాల్లో దేశీయ మార్కెట్‌ను ఎంతగానో ప్రభావితం చేసింది. అయితే రియల్ ఎస్టేట్ రంగానికి ఎంతో ఆకర్షణీయమైన నగరంగా గుర్తింపు తెచ్చుకున్న మహానగరం ఆఫర్డబుల్ ప్రాజెక్టుల నుంచి మొదలుకుంటే ఆల్ట్రా మోడ్రన్ లగ్జరీ ప్రాజెక్టులు దొరికే ప్రాంతంగా మరో ఘనతను సొంతం చేసుకున్నది. కేవలం ఇండ్లకే పరిమితం కాకుండా భవిష్యత్తుకు భరోసానిచ్చే ఓపెన్ ప్లాట్ల కొనుగోళ్లకు అనువైన ప్రాంతంగా నిలుస్తోంది. ఇదే హైదరాబాద్ నగరాన్ని దేశంలోని అన్ని ప్రధాన నగరాల కంటే రియల్ క్రయవిక్రయాల్లో రారాజుగా నిలిచేలా చేస్తోందని పలు అధ్యయనాలు, నివేదికలు, నిపుణులు అభిప్రాయపడుతుండగా... తాజాగా హైదరాబాద్ వేదికగా ఆఫర్డబుల్ నుంచి ఆల్ట్రా మోడ్రన్ లగ్జరీ ప్రాజెక్టులతో రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గధామంగా నిలుస్తుండగా ఆ విశేషాలతో ఈ వారం విశాలభారతి రియల్ టాక్.

**విశాలభారతి, హైదరాబాద్ :**

కరోనా తర్వాత సిటీ రియల్ ఎస్టేట్ రంగం ఊహించని స్థాయికి చేరుకున్నది. అంతకంటే ముందు ఉన్న డిమాండ్ రెండింతలు పెరిగింది. ముఖ్యంగా సొంతింటి కలలను సాకారం చేసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో పెరుగుతున్న కొనుగోలుదారుల ఆర్థిక స్థోమతను బట్టి ప్రాజెక్టుల నిర్మాణం ఊపకుందుకున్నది. అదే సమయంలో ఎకరం రూ. వంద కోట్లకు అమ్ముడు పోయే ఖరీదైన నగరాల్లోనే జాబితాలోనూ చేరింది. అలా కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు లభించే మహానగరాల్లోనే హైదరాబాద్ ముందంజలో ఉంది. దీంతో దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఇక్కడ రావడంతోపాటు స్థిర నివాసానికి అనువైన ప్రాజెక్టులలో ఇండ్లను కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అత్యంత విలాస గృహాలను విక్రయించే నగరాల జాబితాలో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని ప్రముఖ రియల్ ఎస్టేట్ అధ్యయన సంస్థ అనరాక్ వెల్లడించిన నివేదికలో తేలింది. అదేవిధంగా కేవలం విలాసవంతమైన ప్రాజెక్టులకు మాత్రమే పరిమితం కాకుండా సాధారణ, మధ్య తరగతి వర్గాలకు కూడా అనువుగా ఉండే ఆఫర్డబుల్ ఇండ్లకు హైదరాబాద్ అనుకూలంగా ఉందని మరికొన్ని నివేదికల ఫలితంగా స్పష్టమైంది.

భారత్‌లోని ప్రధాన నగరాల్లో అల్ట్రా లగ్జరీ ఇండ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గతేడాది కాలంలో నాలుగింతలు పెరిగి 58శాతానికి చేరినట్లుగా అనరాక్ నివేదికలో పేర్కొంది. రూ. 40 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్లను ఆల్ట్రా లగ్జరీ ప్రాజెక్టులుగా పరిగణిస్తుండగా, వీటి విలువ మూడింతలు పెరిగినట్లుగా రిపోర్ట్‌లో అనరాక్ వెల్లడించింది. వీటికి సంపన్న వర్గాల నుంచి ఊహాకందని స్థాయిలో డిమాండ్ ఏటా పెరుగుతుండగా, నగరంలో ఈ తరహా ప్రాజెక్టుల నిర్మాణంలోనూ గణనీయమైన వృద్ధి చోటుచేసుకున్నది. ఈ జాబితాలో ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లోనే ఆల్ట్రా లగ్జరీ ప్రాజెక్టుల విక్రయాలు జోరుగా సాగుతున్నట్లుగా తేలింది. ఇక గడిచిన ఏడాది కాలంలో కోల్‌కతా, చెన్నయ్, బెంగుళూరు, పుణే నగరాల్లో వీటికి ఆదరణ లేకపోవడంతోపాటు కొనేందుకు కూడా ముందుకు రాకపోవడం గమనార్హం. గతేడాది కాలంగా విక్రయం జరిగిన 13 అల్ట్రా లగ్జరీ యూనిట్ల విలువ విలువ రూ. 1170 కోట్లుగా నమోదైంది. ఇందులో ముంబై రీజియన్‌లో 11 ఇళ్లు, ఢిల్లీలో రెండు ఇండ్లను మాత్రమే విక్రయించారు. వీటిల్లో 10 అపార్ట్‌మెంట్ల విలువ రూ. 730 కోట్లుగా ఉంటే, 3 బంగ్లాల ఖరీదు ఏకంగా రూ. 440 కోట్లుగా ఉందని అనరాక్ పేర్కొంది.

### హైదరాబాద్‌లో ఒకటే...


ఈ ఏడాదిలో ఇప్పటివరకు 58 ఆల్ట్రా లగ్జరీ ఇండ్లను విక్రయించగా, ఇందులో 53 అపార్ట్‌మెంట్లే ఉన్నాయి. వీటి విలువ రూ. 3743 కోట్లు కాగా, 5 బంగ్లాల ఖరీదు ఏకంగా రూ. రూ. 320 కోట్లు. ముంబై రీజియన్‌లోనే 53 ఇళ్లు విక్రయించడం విశేషం. ఇక ఢిల్లీలో 4, హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఒకే ఒక్క ఆల్ట్రా మోడ్రన్ లగ్జరీ ఇల్లు ఈ సంవత్సరంలో అమ్ముడుపోయినట్లుగా అనరాక్ పేర్కొంది. ముంబైలో అమ్ముడైన 53 యూనిట్ల ధర రూ. 200 కోట్లు ఉంటే, ఢిల్లీలో 2 ఇండ్ల ధర రూ. 200 కోట్ల పైమాటేనని తెలిసింది. కరోనా తర్వాత విలాస, అత్యంత విలాస ఇళ్ల నిర్మాణాలకు డిమాండ్ బాగా పెరిగిందని అనరాక్ ఛైర్మన్ అనుజ్ పురి పేర్కొన్నారు. అత్యంత సంపన్నుల వర్గాల నుంచి ఈ విభాగంలో కొనుగోలు జరుగుతున్నాయి. వీటిని కొందరు పెట్టుబడిగా భావిస్తుంటే మరికొందరు మాత్రం వ్యక్తిగత వినియోగానికి పరిమితం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

### ఆఫర్డబుల్ ఇండ్లకు అనువుగా...

ఓవైపు ఆల్ట్రా లగ్జరీ ప్రాజెక్టుల క్రయవిక్రయాలు ఊపు అందుకుంటున్న తరుణంలో... ఆఫర్డబుల్ ఇండ్లకు అనూహ్యరీతిలో ఆదరణ పెరుగుతున్నది. కొనుగోలు దారుల ఆర్థిక స్థోమతకు అనువైన ప్రాజెక్టులు దొరికే నగరాలతో పోల్చితే హైదరాబాద్ మంచి మార్కెట్ ఉన్నట్లుగా నిపుణులు చెబుతున్నారు. నగరంలోని వెస్ట్ సిటీలోని ప్రాంతాలు మినహా నగరం మూడు వైపులా బడ్జెట్ ప్రాజెక్టులకు అనువైన ప్రాంతాలుగా చెబుతున్నారు. అయితే నగరంలో బడ్జెట్ ధరల్లో దొరికే ప్రాంతాలను గుర్తించడంతోపాటు 500 నుంచి 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో గల నివాసాలు ప్రాంతాల్ని బట్టి రూ. 40 లక్షల నుంచి గరిష్ఠంగా రూ. 65 లక్షల ధరలో దొరుకుతున్నట్లుగా నివేదికలు చెబుతున్నాయి. బడ్జెట్ ఇండ్లకు వెస్ట్ సిటీ మినహా అన్ని జోన్లలోనూ నిర్మాణంలో ఉన్నాయని, ఈస్ట్, నార్త్, సౌత్ సిటీల్లో వీటి లభ్యత అత్యధికంగా ఉన్నట్లుగా నిపుణులు సూచిస్తున్నారు. అయితే కోర్ సిటీలో ఆఫర్డబుల్ ప్రాజెక్టుల లభ్యత గణనీయంగా తగ్గడానికి మాత్రం భూముల ధరల పెరుగదలనే కారణంగా చెబుతున్నారు.

### ఆఫర్డబుల్ ఇండ్లకు అనకూలంగా...

ప్రస్తుతం వెస్ట్ సిటీ మొత్తం ఖరీదైన అపార్టుమెంట్లు, విల్లా ప్రాజెక్టులే అత్యధికంగా అమ్ముడుపోతుండగా, మిగతా ప్రాంతాలు ఆఫర్డబుల్ ప్రాజెక్టులకు అనుకూలంగా ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ జాబితాను పరిశీలిస్తే ఈస్ట్ సిటీలో కర్మాన్ ఘాట్, కుషాయిగూడ, హయత్ నగర్, అన్నోజీగూడ, మల్లాపూర్, ఉప్పల్, పోచారం, ఘట్ కేసర్ పరిసర ప్రాంతాల్లో దొరికే ప్రాజెక్టుల ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా గేటెడ్ కమ్యూనిటీలు, ప్రీమియం ప్రాజెక్టులు కూడా జోరుగానే నిర్మిస్తుండగా, ఆదిభట్లలో రెడీ టూ మూవ్ ప్రాజెక్టులు, అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుల సంఖ్య ఎక్కువగా ఉందని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో సగటు ధర రూ. 4100 నుంచి మొదలు అవుతుండగా, బిల్డర్ ప్రొఫైల్, ప్రాజెక్టు అమెనెటిస్, ప్రాజెక్టు సెగ్మెంట్ వారిగా విక్రయిస్తుండగా, ఎక్కువగా ఐటీ , టాటా ఎయిరో స్పేస్‌లో పనిచేసే ఉద్యోగుల నుంచి కొనుగోళ్లు జరుగుతున్నాయి. బడ్జెట్ ధరల్లో అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున ప్రీమియం కమ్యూనిటీలు నార్త్ సిటీలోనూ అందుబాటులోకి వచ్చాయి. కొనుగోలుదారుడి బడ్జెట్‌కు తగ్గట్లుగా ఇక్కడ నివాస గృహాల నిర్మాణం జరుగుతుండగా, సుచిత్ర, కొంపల్లి చుట్టుపక్కల ప్రాంతాలు, దుండిగల్, బహదూర్‌పల్లి, జీనోమ్‌వ్యాలీ, గాజులరామారం, కౌకూరు, మల్లంపేట, గుండ్లపోచం పల్లి, మారేడ్‌పల్లి, శామీర్‌పేట వంటి ప్రాంతాలు అనువుగా ఉన్నాయి. ఇక సౌత్ హైదరాబాద్‌ను పరిశీలిస్తే లక్ష్మీగూడ, సాతంరాయి, తుక్కుగూడ, శంషాబాద్ ప్రాంతాలు అపార్టుమెంట్ ప్రాజెక్టులు ఎక్కువగా వస్తున్నాయి. అదేవిధంగా విలాసవంత ప్రాజెక్టులతోపాటు బడ్జెట్ హోమ్స్ కూడా ఉన్నాయి.



### నలువైపులా ప్రాజెక్టులు...

ఇటీవల కాలంలో హైరైజ్ ప్రాజెక్టులకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా మిడ్ రేంజ్ హైరైజ్ ప్రాజెక్టులను సిటీకి దూరంగా ఉన్నా కొనేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో అమీన్ పూర్, మియాపూర్‌తోపాటు, ఉప్పల్, ఎల్బీనగర్, ఓల్డ్ సిటీలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా ప్రాజెక్టులు మరో రెండు, మూడేళ్లలో అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం రెడీ టూ మూవ్ ప్రాజెక్టులన్నీ కూడా కేవలం ఐటీ కారిడార్‌లోని నానక్ రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో.. బడ్జెట్ హైరైజ్ ప్రాజెక్టులకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని నిర్మాణసంస్థలు నగరం అన్నివైపులా కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నాయి. అదే సమయంలో గేటెడ్ కమ్యూనిటీ, విల్లా ప్రాజెక్టులతోపాటు, స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టులు కూడా గణనీయంగా అందుబాటులోకి వస్తున్నాయి.



# ఎమ్మెల్యే అభ్యర్థుల చుట్టూ పెత్తందారుల ఆధిపత్యమే

- ప్రాంతం ఆదివాసులది పెత్తనం అగ్రవర్ణాలది.
- ఎమ్మెల్యే అభ్యర్థులు మరబొమ్మలు
- ఎమ్మెల్యే అభ్యర్థుల వద్ద కానరాని ఆదివాసుల నేతలు. - ఆదివాసీ నేతలను గౌరవించట్లేదని ఆరోపణ.
- ఆదివాసి ఎమ్మెల్యేల అభ్యర్థులపై మండిపడ్డ మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి



**భద్రాచలం,విశాల భారతి:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా వివిధ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల వద్ద అగ్రవర్ణాల ఆధిపత్యం పెత్తందారుల కను సైగల్లో ఎన్నికల ప్రక్రియ ముగియటం బాధాకరమని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను పరిరక్షించాలంటే ఆదివాసీ నాయకులు ఆదివాసీ ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థుల వద్ద ఎన్నికల యూహరచనలో భాగస్వాములై ఉంటే ఆదివాసి ప్రాంతానికి మేలు జరిగేదని ఆమె అన్నారు అగ్రవర్ణాలు ఆదిపత్య కులాలు భూదందా సెటిల్మెంట్లు అరాచక వాదులు అల్లరి మొక్కలు ఆదివాసి ఎమ్మెల్యేల అభ్యర్థుల చుట్టూ ముసురుకొని ఎన్నికల ప్రక్రియను నడిపించారని ఆదివాసి ప్రాంతానికి ఇది చాలా ప్రమాదకరమైందని ఆమె భావించారు ఆదివాసీ నాయకులను మెయిన్ రోలుగా ఉంచి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడలను వేసేవారిగా పార్టీ నాయకత్వం చూడకుండా చిన్న చూపు చూస్తున్నారని వివిధ రాజకీయ నాయకత్వం మొత్తం అగ్రవర్ణాల పెత్తందారుల గుప్పెట్లో బందీ అయిందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. చట్టాలను ఉల్లంఘించి ఇప్పటికే బహుళ బహుళ అంతస్తుల నిర్మాణాలు యదేచుగా కొనసాగుతా ఉన్నాయని వారికి అండదండగా కొంతమంది సెటిల్మెంట్ దందాలు చేసేవాళ్లు అండదండగా ఉన్నారని చట్టాలు ఉన్నా కూడా అధికారులు కూడా నోరు మెదపకపోవడం వెనక ఏ కుట్ర దాగుందో తెలపాలని ఆమె అన్నారు చిన్నాచితక ప్రజల పైన చట్టం పేరు మీద భయపెడుతున్న అధికారులు అరాచక వాదుల ఆగడాలను ఎందుకు అరికట్టలేదని ఆమె ప్రశ్నించారు. పేద ప్రజల పైన నిబంధనలు గుర్తు చేస్తున్న అధికారులు బడా బాబుల పైన ఎందుకు నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకోవట్లేదు తెలపాలని ఆమె అన్నారు రాజకీయ ఒత్తిళ్లు ఏజెన్సీ ప్రాంతంలో రాజ్యమేలుతున్నాయని ఏజెన్సీచట్టాలకు తూట్లు పొడుస్తున్నారని ఆమె ఆరోపించారు చట్టాలను తుంగలో తొక్కి ఇసుక మాఫియా మద్యం మాఫియా రియల్ ఎస్టేట్ వ్యాపారం మాఫియా బహుళ అంతస్తుల సెటిల్మెంట్ మాఫియా చెలరేగిపోతుంటే. ఈ ప్రాంతం ఆదివాసుల దని చెప్పుకుంటున్న నిరుపేద ఆదివాసులకు జానెడు జాగా అడిగితే ప్రశ్నించే గొంతుకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆమె మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతంలో ఏ పార్టీ గెలిచినా ఆదివాసీలకు నిరుపేద దళిత బడుగు బలహీన వర్గాలకు ఒరిగేది ఏమీ లేదని ఆమె అన్నారు. ఏ పార్టీ గెలిచిన అరాచక శక్తుల చేతుల్లోనే అధికారం ఉంటుందని ఆమె అన్నారు గెలిచిన ఎమ్మెల్యేని బూచిగా చూపించి తెర వెనుక బాగోతం నడిపిస్తారని. వాళ్ల ఉనికిని కాపాడుకోవడం కోసం వాళ్ల ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజకీయ పెత్తనం కొనసాగించడం కోసం తప్ప నిరుపేదల పైన ఏమాత్రం ప్రేమ లేదని ఆమె తేల్చి చెప్పారు ఇకనైనా ఎమ్మెల్యే అభ్యర్థుల తీరు మార్చుకోవాలని ఇప్పటివరకు మీ చుట్టూ ఉన్నది ఎవరన్నది మీకు తెలుసని ఆదివాసి చట్టాలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు నిరుపేద దళితులు బడుగు బలహీన వర్గాలు ఆకలికి అలమటించే వారంతా ఒక్కతాటిపై నడవాలని ఆమె పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మహిళా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 12 నుంచి తపాల ఉద్యోగుల నిరావధిక సమ్మె

- 8 గంటల పని విధానంతో పాటు పెన్షన్ మంజూరు చేయాలంటు డిమాండ్

**సూర్యాపేట, విశాలభారతి:** 8 గంటల పని విధానాన్ని అమలు చేసి పెన్షన్ తో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తపాల ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి జరిగే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని జిడి ఎస్పి జెసిఎ సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి. నాగరాజు, చైర్మన్ రవిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సూర్యాపేటలోని సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సమ్మెకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వేసుకు అదనపు ఇంక్రిమెంట్లు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాడ్యుటీ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలన్నారు. పెయిడ్ లెవ్వులను 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కంలేష్ చంద్ర సిఫారసు చేసిన బంచింగ్ చేసి జిడిఎస్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా మరికొన్ని డిమాండ్ల సాధనకై ఈనెల 12 నుంచి నిర్వహించే రావాదిక సమ్మెను గ్రామీణ తపాల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఓ లింగయ్య, పుల్లయ్య, సత్యం, కరుణాకర్, శుక్య, దివ్య, అఖిల, మేరి, నౌసిన్, చికిత గోపి, మల్లయ్య, ఆంజనేయులు, ప్రేమ్, లావణ్య, వెంకటరమణారెడ్డి, శ్రావణ్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి రజనీకుమారి
- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పాల్వాయి రజిని కుమారి



**సూర్యాపేట, విశాలభారతి:** దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి రజిని కుమారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వం కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ లో ఉండి సేవ చేసేందుకు గత నెల 18వ తారీఖున టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తాను చేరడం జరిగిందని తెలిపారు .దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపు పవనాలు వీస్తున్నాయని తెలిపారు .బడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గెలవడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటని మరోమారు రుజువు కాబోతుంది అన్నారు. అనంతరం రాంరెడ్డి దామోదర్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## కౌంటింగ్ కేంద్రాల బందోబస్తు పరిశీలించిన ఎస్పీ రాహుల్ హెగ్డ

- ఎన్నికల లెక్కింపుకు మూడు అంచల భద్రత
- 500 మంది సిబ్బందితో బందోబస్తు
- ఆర్మ్స్ సిబ్బంది, సీసీటీవీ కెమెరాల పహారాలో కౌంటింగ్ కేంద్రాలు.
- 144 సెక్షన్ కోనసాగింపు
- ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదు. బాణసంచా, డీజే లు నిషేదం
- ఎస్పి రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు సందర్భంగా పోలీసు బందోబస్తు రక్షణ వలయాన్ని శనివారం ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ పరిశీలించారు. మూడంచల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, 500 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తారని, ఆర్మ్స్ సిబ్బంది, సీసీటీవీ కెమెరాలు పహారా ఉన్నదని , పూర్తిగా బారికేడింగ్ చేశాం అని ఎస్పీ తెలిపినారు. 144 సెక్షన్ అమలు కొనసాగుతుందని , గుంపులుగా చెరవోద్దని తెలిపినారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, ఏజంట్లు సహకరించగలరని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి (సెక్యూరిటి వారికి) చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రానికి ప్రవేశం గలదని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్, ఫైర్ వస్తువులు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదన్నారు.మూడు సెక్టార్స్, మూడు అంచల భద్రత.12 సెక్షన్ల పారామిలిటరీ సిబ్బంది, 50 మంది స్టేట్ అర్మడ్ సిబ్బంది, అడిషనల్ ఎస్పీ 1, డీఎస్పీ లు 4, సీఐ లు 14, ఎస్ ఐ లు 40, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు, హోమ్ గార్డ్ లు కలిపి 400 మంది విధులలో ఉంటారని తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగభూషణం, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, పట్టణ సీఐ రాజశేఖర్, రూరల్ సీఐ అశోక్ రెడ్డి, ఆర్ ఐ నారాయణ రాజు ఉన్నారు.



## ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను విజయవంతం చేయాలి

- ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన సాహితీవేత్తలు

**సూర్యాపేట, విశాలభారతి:** శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16 ,17 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్ధల కన్వెన్షన్ హాల్లో నిర్వహించే తెలుగు సాహిత్య కళ ఉత్సవాలను విజయవంతం చేయాలని మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ పిలుపునిచ్చారు. పట్టణానికి చెందిన కవులు కళాకారులు శనివారం పట్టణంలోని సుధా బ్యాంకు ఆడిటోరియంలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కళాకారులను ప్రోత్సహించేందుకు శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 30 గంటల 30 నిమిషాల 30 సెకండ్ల నాన్ స్టాప్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కవులను కళాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కళా వేదిక జాతీయ కొల్లి రమావతి, జాతీయ చైర్మన్ కత్తిముండ ప్రతాప్ నిర్వహించే వివిధ సకల కల ప్రదర్శనలను కళాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, కవి రచయిత హమీద్ ఖాన్, సింగర్ దాచేపల్లి లక్ష్మి, ప్రముఖ కార్టూనిస్టులు పల్లె మణి బాబు, ఆనంద్, దైదా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న తెలంగాణ ఉద్యమకారులు



**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం సంత జరుగు ప్రాంతంలో రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఏదైనా విలువైన వస్తువు దొరికితే చటుక్కున దాచేసుకుంటారు. డబ్బు, బంగారం వంటివి దొరికితే అదృష్టం కలిసి వచ్చిందంటూ సైలెంట్ గా ఇంటికి జారుకుంటారు. అయితే అందరూ అలాగే ఉంటారని అనుకోవడం పొరపాటు కొంత మంది మాత్రం తమది కానిది ఏది తీసుకోవడానికి అంగీకరించరు పోగొట్టుకున్న వాళ్లకు తిరిగి ఇవ్వాలనుకునే వాళ్లు మాత్రం చాలా అరుదుగా ఉంటారు.. అయితే శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలో సంత ఉండగా తిరుమలగిరి కి చెందిన ఓ మహిళ పండ్లు అమ్మడానికి వచ్చి చౌరస్తా ప్రాంగణంలో తన పైసల సంచి పోగొట్టుకొని బాధతో ఏడ్చుకుంటూ అటు ఇటు తిరుగుతూ భాదపడుతూ అందరిని అడుగుతుండగా.. అంతకు ముందే అటుగా వెళుతున్న దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు వార్డు సభ్యులు చింత పరుశరాములు కు ఓ ఎరుపు రంగు పైసల సంచి దొరికింది ఆ సమయంలో అక్కడ ఎవరూ కనిపించకపోవడంతో కొంత సమయం తర్వాత మానవత్వంతో మళ్లీ అదే ప్రదేశానికి వచ్చి గమనించగా అక్కడ ఆ మహిళ ఏడ్చుకుంటూ కనిపించంచగా అతడు ఏమైంది అని అడుగగా నా పైసల సంచి పడి పోయింది అందులో రూ. 5000 వేలు ఉండే అని ఏడ్చుకుంటూ చెప్పిగా ఇదేనా నీ పర్సు అని ఆమెకు అందజేసి ఏడువకూ అని ఓదార్చగా ఆనందం వ్యక్తం చేసింది. మండల కేంద్రానికి చెందిన పలువురు పైసల సంచి అందజేసి మానవత్వాన్ని చాటుకున్న చింత పరశురాములు ను అభినందించారు.



## ప్రజా సమస్య ల పరిష్కారమే లక్ష్యం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగారెడ్డి

**మిర్యాలగూడ, విశాల భారతి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ లో ప్రజా పోరాటం నిర్వహిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సీపీఎం ఆఫీస్ లో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఎన్నికల్లో డబ్బులు, మద్యం మాంసం విచ్చలవిడిగా పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభ పెట్టారని ఆరోపించారు. కోట్ల రూపాయలు చేతులు మారిన, బహిరంగంగా ఓటుకు నోటు ఇచ్చిన, డబ్బు మద్యం మాంసం విచ్చలవిడిగా అందజేశారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ప్రధానంగా అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే పోరాటాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని చెప్పారు. ప్రజా ఉద్యమాలతో సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తా మన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్ రెడ్డి, పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, గోవర్ధన, శ్రీనివాస్, సైదులు, సైదమ్మ, అరుణ ఉన్నారు.

## ఖోఖో పోటీలకు ఎంపికైన బాలెంల విద్యార్థిని



**సూర్యాపేట, విశాలభారతి:** ఆసిఫాబాద్ లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అండర్ 14ఖో ఖో టోర్నమెంట్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలెంల విద్యార్థిని బొలగాని భవ్య ఎంపికైనట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా ప్రసాద్ తెలియచేశారు. శనివారం బాలెంల ఉన్నత పాఠశాల యందు శివరాత్రి బిక్షపతి గారి జ్ఞాపకార్ధం శివరాత్రి శేఖర్ గారి సౌజన్యం తో నిర్వహించిన సెలక్షన్ కం టోర్నమెంట్ లో పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లా టీం కు ఎంపిక కావటం జరిగింది అని తెలిపారు.ఆమె ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ ప్రముఖులు అభినందనలు తెలియచేశారు.టోర్నమెంట్ నిర్వహణ కు ఆర్థిక సహాయం అందించిన శివరాత్రి శేఖర్ గారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు ధన్యవాదములు తెలియచేశారు



## ఇంటిలిజెన్స్ అదుపులో నలుగురు మావోయిస్టులు

**మంచిర్యాల, విశాల భారతి:** ఇందారం గ్రామ సమీపంలోని ఒకరి ఇంటిలో ఉన్న నలుగురు మావోయిస్టులను ఎస్బిఐ నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. గత ఆరు నెలల నుంచి నలుగురు మావోయిస్టులు మంచిర్యాల జిల్లాలో సంచరిస్తున్నట్టుగా నిగా వర్గాలు అనుమానించాయి. శనివారం ఇందారం ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఒక మాజీ మావోయిస్టు ఇంటిలో వారు ఉన్న విషయాన్ని తెలుసుకున్న నిఘా వర్గాలు ఆ ఇంటిని చుట్టిముట్టాయి. నలుగురి వద్ద ఆయుధాలు ఉన్నావా, లేదా అనే విషయం ఇంకా నిఘా వర్గాలకు స్పష్టం కాలేదు. స్థానిక పోలీస్ బలగాలు కూడా ఆ ఇంటికి చేరుకుంటున్నాయి. నలుగురు మావోయిస్టులు లొంగిపోని నేపథ్యంలో ఎదురుకాల్పులు జరగడానికి అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. వారోత్సవాల నేపథ్యంలోనే మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోడానికే వచ్చినట్టు తెలుస్తోంది. స్థావరం పొందిన నలుగురు మావోయిస్టుల హోదా కూడా తెలియాల్సి ఉంది.


## ఎలక్షన్లో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**పాలేరు 'విశాల భారతి:** పాలేరు నియోజకవర్గంలో గురువారం జరిగినటువంటి ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి అయినటువంటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాలుగు మండల నాయకులు కార్యకర్తలు బూతు ఏజెంట్లకు యువకులు శక్తి వంచన లేకుండా కష్టపడి చాలా ప్రశాంతంగా ఎలక్షన్లో పాల్గొనటమే కాకుండా ప్రతి ఒక్కరితో ఓటు వేపించి వాలంటరీగా పనిచేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీద నమ్మకంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ పాలేరు నీయోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలో నిభాద్గుణ గ్రామంలో సర్పంచ్ చిట్టెటి భోజ రెడ్డి నివాసంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. సునీల్ గురుస్వామి, ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ చేసిన శ్యామ్ సుందర్ రెడ్డి, వినయ్ రెడ్డి లు ఈ పడి పూజ చేశారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి లకు అభిషేకాలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి స్వాములు పడిపూజకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్ గురు స్వామి తల్లిదండ్రుల పాత్ర ఎంతో గొప్పదని వివరించారు. వచ్చే సంవత్సరం శబరిమ వరకు పాదయాత్ర చేయడానికి ఆసక్తి ఉన్న స్వాములు తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నక్కల ప్రమోద్ రెడ్డి, చిట్టెటి నర్సారెడ్డి,మహిపాల్ రెడ్డి,గడ్డం గంగారెడ్డి,బొర్రన్న,రమేష్, డిస్కవర్ గంగారెడ్డి,భోజ రెడ్డి, రొడ్డ మురళి, కార్తీక్, భోజన్న, గిరి,నక్కల ముత్యం,ప్రణవ్,విజయ్, నవీన్, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన మాడవిడి గంగాధర్ కు ఇటీవలే జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఆయనను పరామర్శించి, వైద్య ఖర్చుల కోరకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి- ప్రాణదాతలు అవ్వండి

- కోదాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ



**కోదాడ, విశాల భారతి:** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని బీసీ విద్యార్థి సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి, కోదాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ పిలుపునిచ్చారు. కోదాడలోని శ్రీ హృదయ హాస్పటల్లో రక్తహీనతతో బాధపడుతున్న మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన పశువుల వీరమ్మ అనే పేషంట్ కి పచ్చిపాల రామకృష్ణ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో సాటి మనిషికి సహాయం చేయా... దానం చేస్తే బీదవారు ఉండరని ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

మిగతా 4 లో



# కౌంటింగ్ సెంటర్ల బయట గట్టి నిఘా

- జనాలు గుమిగూడకుండా చర్యలు
- చివరి రౌండ్ టైమ్ లో బీ అలర్ట్
- డీజీపీ అంజనీ కుమార్ యాదవ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎన్నికల కౌటింగ్‌కు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులను డీజీపీ అంజనీకుమార్ ఆదేశించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు గురువారం జరగ్గా.. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానున్నది. ఈ క్రమంలో సీపీలు, ఎస్పీలతో డీజీపీ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుపై సమీక్షించారు. కౌంటింగ్ సెంటర్ల వెలుపల, బయట గట్టి నిఘా వేయాలని సూచించారు. కౌంటింగ్ చివరి రౌండ్లలో ఉత్కంఠగా సాగే అవకాశం ఉంటుందని.. ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద గుమిగూడకుండా చూడాలని.. పికెటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అదనపు బలగాలను అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్నికలను ఇప్పటి వరకు ప్రశాంతంగా నిర్వహించామని.. మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.

# సాగర్‌ను పరిశీలించిన కేంద్ర బృందం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** నాగార్జున సాగర్ జలాశయాన్ని శనివారం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సభ్యులు సందర్శించారు. మొదట సాగర్ ఎడమ కాలువను పరిశీలించారు. అనంతరం కుడి కాలువను సందర్శించారు. అలాగే డ్యామ్‌ను సెంట్రల్ వాటర్ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ వీఎన్‌రావు సైతం పరిశీలించారు. ఇదిలా ఉండగా.. కేంద్రం ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ కుడి కాలువ 7 నెంబర్ గేటును అధికారులు మూసివేశారు.
ప్రస్తుతం ఐదో నంబర్ గేట్ ద్వారా నీటి విడుదలవుతుండగా.. ఈ గేట్‌ను సైతం రాత్రి వరకు మూసివేయనున్నట్లు సమాచారం. ఏపీ విభజనలో భాగంగా కేఆర్ఎంబీ నాగార్జున సాగర్ డ్యామ్ నిర్వహణను తెలంగాణకు అప్పగించింది. అయితే, గత బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఏపీ ప్రభుత్వం దౌర్జన్యంగా డ్యామ్‌పై పోలీసు బలగాలను మోహరించి.. అనుమతి లేకుండా నీటిని విడుదల చేసింది. తెలంగాణ సైతం బలగాలను సంఘటనా స్థలంలో మోహరించింది.
కేంద్రం జోక్యంతో రెండు రాష్ట్రాలు బలగాలను ఉపసంహరించాయి. ప్రస్తుతం డ్యామ్‌ను కేంద్ర బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. అయితే, పరిస్థితిపై కేఆర్ఎంబీ కేంద్రానికి నివేదిక ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించి వ్యవహరించింది అందులో పేర్కొంది. ఇండెంట్ లేకుండా, లేఖ రాయకుండా ఏపీ నీటిని విడుదల చేసిందని నివేదికలో తెలిపింది. మొదట ఇచ్చిన ఇండెంట్ ప్రకారం జనవరి, ఏప్రిల్‌లో ఐదు టీఎంసీల చొప్పున నీటిని విడుదల చేయాల్సి ఉందని నివేదికలో నదీ యాజమాన్య బోర్డు పేర్కొంది.



## సాగర్పై ఏపీ పోలీసులు దౌర్జన్యంగా మోహరించారు

**శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రం శాసనసభ ఎన్నికల్లో ప్రభుత్వ యంత్రాంగం బిజీగా ఉన్న సమయంలో నాగార్జున సాగర్ ఆనకట్టపై ఏపీ పోలీసులను ఆ రాష్ట్ర సర్కార్ దౌర్జన్యంగా మోహరించిందని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. సాగర్ గేట్లను తెరిచి, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి 5,000 క్యూసెక్కుల నీటిని తరలించడం చాలా తీవ్రమైన అంశం అని గుత్తా మండిపడ్డారు. దురాలోచనతోనే ఏపీ ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పాల్పడిందని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందని సుఖేందర్ తెలిపారు. ఉభయ రాష్ట్రాల నీటి డిమాండ్ విషయంలో కృష్ణా రివర్ బోర్డ్ మేనేజ్మెంట్కు తెలియజేశామని వెల్లడించారు. అక్టోబర్, జనవరి, ఏప్రిల్ నెలలో ఐదు టీఎంసీలు ఆంధ్రపదేశ్కు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే రాష్ట్రాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని గుత్తా అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.



# బాధిత కుంటుంబాన్ని పరామర్శించిన మంత్రి వేముల

**బాల్కొండ, విశాల భారతి:** బిజెపి నాయకుల బెదిరింపులకు భయపడి మనస్తాపానికి గురై గత రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న మండలంలోని బెజ్జోరా గ్రామానికి చెందిన తోనిగండ్ల రాజా గౌడ్ కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజా గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధ్యులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, జెడ్పిటిసి రవి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మొయిజ్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సయ్య, సర్పంచ్ ప్రతిభాసుమన్,ఎంపీటీసీ సూళ్ల నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్సీ సెంటర్ ను సందర్శించిన సీపీ, కమీషన్ లు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి,
- 12 గంటల వరకు ఫలితం వచ్చే అవకాశం

**సికింద్రాబాద్, విశాలభారతి:** నేడు సికింద్రాబాద్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ (70), కు ఓయూలో దూరవిద్య కేంద్రంలో ఉన్న క్లాస్ రూమ్ కాంప్లెక్స్ లో డీఆర్సీ లో ఆర్ ఓ ఎస్.ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. హాల్ నెంబర్ 1 లో 14 లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేశారు.

**ఉన్నత అధికారుల సందర్శన సూచనలు, సలహాలు**

ఓయూలో ఉన్న డీఆర్సీ కేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం నగర సీపీ, నగర కమిషనర్ లు వేరు వేరుగా సందర్శించి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో పరిశీలించి అక్కడ ఉన్న ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ చేయాల్సిన మార్పులు చేర్పులు వివరించారు. వారి వెంటనగర సీపీ సందీప్,



జి యచ్ యం సి కమిషనర్ రోనాల్డ్ రాస్, ఆర్ ఓ ఎల్లారెడ్డి, శాండిల్య, ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్,అడిషినల్ డీసీపీ పుర్వేస్వర్ , ఓయూ ఏసీపీ సైదయ్య , చిలకగూడా ఏసీసీ జైపాల్ రెడ్డి, ఓయూ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

**మధ్యాహ్నంకే ఫలితం వచ్చే అవకాశం.**

సికింద్రాబాద్ లో 1 లక్ష 41 వేల 104 ఓట్లు పోల్ అయిన విషయం తెల్సిందే. దీనితో 14 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 14 రౌండ్స్ లో ఓట్లు లెక్కింపు చేస్తారు. మెదటి రెండు రౌండ్స్ పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించడం తరువాత ఇతర ఓట్లు లెక్కించడం జరుగుతుంది. దీనితో సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అన్నది 11 నుండి 12 గంటల మధ్యలో తెలిసిపోతుంది..
అభ్యర్థులు, వారి వారి కౌంటింగ్ ఏజెంట్స్ ఉదయం 7 గంటల కు డీఆర్సీ కి చేరుకోవాలని ,సెల్ ఫోన్స్ అనుమతించ బడవు అని చిలకగూడా ఏసీసీ జైపాల్ రెడ్డి చెప్పారు.అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరిచి 8 గంటలకు లెక్కింపు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అభ్యర్థులు, వారి వారి లెక్కింపు ఏజెంట్స్ అధికారులు ముందే చెప్పిన నిబంధనలు, సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు.ఆర్ ఓ జారీ చేసిన పాస్ లు ఉంటేనే అనుమతించనున్నట్లు ఏసీపీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం వరకు అభ్యర్థుల, అధికారుల, ఉద్యోగుల, మీడియా, సిబ్బంది కి పాస్ లు జారీ చేశారు. గంట గంటకు ఫలితాలు అధికారికంగా ప్రకటించనున్నట్లు ఆర్ ఓ ఎల్లారెడ్డి పేర్కొన్నారు.

**అభ్యర్థుల ధీమా**

ఇక అభ్యర్థులు వారి వారి లెక్కలతో కార్యకర్తలు, సన్నిహితుల వద్ద ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి రక్షణ సమస్యలు లేకుండా ముందస్తు గా భారీగానే బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఓట్ల లెక్కింపు కోసం గచ్చిబౌలి స్టేడియం సిద్ధం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం ఉదయం 8 గంటలకు గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్నది ఎన్నికల అధికారులు తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపును చేయనున్నట్లు, అందుకుగాను 7 టేబుల్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటి ఫలితాలు ఉదయం 9:30 గంటలకు వెలువడే అవకాశం ఉందన్నారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం 28 టేబుల్స్ ను ఏర్పాటు చేశామని, మొత్తం 23 రౌండ్లు కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఆచార్య 'దార్ల'కు తమిళ సాంస్కృతిక పరిశోధన కేంద్రం సాహిత్య పురస్కారం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సాహిత్యంలో విశేషమైన సేవలు అందిస్తున్న హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు కి తమిళ సాంస్కృతిక పరిశోధన కేంద్రం,పాలక్కడ్ వారు కడప, యోగివేమన విశ్వ విద్యాలయంలో ఉత్తమ సాహితీవేత్త పురస్కారంతో సత్కరించారు. కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం,తమిళ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ పల్లక్కాడ్, డీఏవీ కళాశాల, అజ్మీర్ సహకారంతో 'వనవిల్ కె.రవి రచనల్లో భిన్న దృక్పథాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం జరిగిన సమాపనోత్సవంలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య,ప్రసిద్ధ తమిళ కవి, న్యాయవాది వనవిల్ కె.రవి, రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ, హిందీశాఖాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్. లక్ష్మీ అయ్యర్, ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ చేతులమీదుగా ఈ పురస్కారాన్నిచ్చి సత్కరించారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తో పాటు వివిధ రంగాల్లో కృషి చేసిన యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి, డా.ఉప్పలధడియం వెంకటేశ్వర, డా. జిల్లెల్ల బాలాజీలను పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైవియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జి. పార్వతి, ఆచార్య ఎ.జి.దాము,ఆచార్య పి.రమాదేవి, ఆచార్య వినోదిని, ఆచార్య పి.పద్మతదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ దే విజయం

- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం
- ఎగ్జిట్ పోల్స్ అన్ని గాలి బుడగలు
- డా.ఎల్చల దత్తాత్రేయ ఓయూ జెఏసి అధ్యక్షులు

**సికింద్రాబాద్, విశాల భారతి:** ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఓయూ జేఏసీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఎల్చల దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఎవరు గెలుస్తారనే ఓటరు నిర్ణయం ఈవీఎంలో నిక్షిప్తమై ఒక నిశ్శబ్ద విప్లవం లా కొనసాగుతుందని అన్నారు. నరాలు తెగే ఉత్కంఠలో మళ్ళీ గెలిచేది బిఆర్ఎస్ మాత్రమే ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ స్వయం ప్రకటితాలే నీటి బుడగలే బలుపులును చూసి గెలుపు అనుకుంటే పొరపాటే ముచ్చటగా మూడోసారి ఈ రాష్ట్రాన్ని పాలించేది కేసీఆర్ అని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల రారాజు ఈ రాష్ట్రాన్ని సాధించిన మహా నేత కెసిఆర్ చేతిలోనే ఈ రాష్ట్రం సురక్షితంగా ఉంటుంది ఓటు వేసే ముందు ప్రతి ఓటర్ తన మదిలో కేసీఆర్ పాలనను సంక్షేమ రాజ్యాన్ని గుర్తు చేసుకుంటూ కారు గుర్తుపై ఓటు వేసి కెసిఆర్ విజయాన్ని ఈవీయంలో నిక్షిప్తపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వయం ప్రకటిత ఎగ్జిట్ పోల్స్ తో తాత్కాలిక ఆనందాన్ని పొందుతుంది మందాల భాస్కర్ మాట్లాడుతూ. కొన్ని గంటల్లోనే ఎవరి భవిష్యత్తు ఏంటో ప్రజల ఓటు నిర్ణయం ప్రకటన వెలువడనుంది ముమ్మాటికి కేసీఆర్ ఏ గెలుస్తాడు మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జెఏసి ఫౌండర్ చైర్మన్ మందాల భాస్కర్,నాయకులు పసర కొండ కిషోర్,బొమ్మ కంటి సత్యపాల్,అనిల్ ప్రజాపతి, అర్జున్,కొప్పుల ఆనంద్ పాల్గొన్నారు.




# హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బిహెచ్ఈఎల్ టౌన్‌షిప్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ హచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిపై శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే.నాగభూషణం (డిప్యూటీ పారామెడికల్ విశ్రాంత అధికారి, వైద్య ఆరోగ్యశాఖ) విచ్చేశారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖిత్ అంజూమ్,ముఖ్య అతిథి పాల్గొన్న నాగభూషణం మాట్లాడుతూ ప్రపంచంలో కొన్ని రకాల వ్యాధులు,వైరస్ లకు ఎన్నో సంవత్సరముల నుండి మందులను కనిపెట్టలేకపోతున్నామన్నారు. 1980లో హెచ్ఐవి,ఎయిడ్స్ వైరస్ ను గుర్తించినప్పటికీ నేటి వరకు ఈ వైరస్ శాశ్వత నివారణకు మందును కనిపెట్టలేక,కాని కొన్ని రకాల మందులతో ఈ వ్యాధిని అదుపులో పెట్టగలుగుతున్నామని తెలిపారు.ఈ వ్యాధి బారిన పడ్డవారు మందులు వాడటం ద్వారా పది ఏళ్ళు బ్రతుక గలుగుతారని,కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ హ్యూమన్ ఇమ్మినో డిఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవి) నుండి తప్పించుకోవచ్చుని అన్నారు. ఈ హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి బారిన పడి ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది మరణిస్తున్నారని,దీంతో ప్రాణ నష్టం,ఆర్థిక నష్టం,కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడం జరుగుతుందని పేర్కొన్నారు. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 డిసెంబర్ 1న ప్రతి ఏడాదీ ఒక నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు.ఈ సంవత్సరపు నినాదం 'గుర్తుంచుకోండి కట్టుబడి ఉండండి'.అనే నినాదంతో చేపట్టారన్నారు.ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించి ప్రజలను ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా చూడటమే దాని ప్రధాన ఉద్దేశం అన్నారు. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయకుండా అనారోగ్యంగా ఉన్నప్పుడు వెంటనే వైద్యుని సంప్రదించి వారి సూచనలు,సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఫర్హాత్, డాక్టర్ ఆర్విజికే మోహన్, డాక్టర్ జ్యోతిర్మయి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, జనార్ధన్,బాలన్న, జిల్ మల్లేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి అకాల మరణం బాధాకరం

- రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి:** రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సభ్యులు యాస రంగారెడ్డి అకాల మరణం బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం కాసరబాదకు చెందిన యాస రంగారెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ లో రంగారెడ్డి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఇటీవలే రంగారెడ్డి కుమారుడు కూడా మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో



వుండగానే రంగారెడ్డి కూడా మరణించడం అత్యంత బాధాకరమన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా కోశాధికారి పాల సైదులు, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ ,అఖిల్ అహ్మద్, కమలాకర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ దళితులను సీఎం చేయాలి

- వి.రాజేశ్వర్

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్న వేళా దళితులకు సీఎం చేసేందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్డేపల్లి.రాజేశ్వర్ ఒక ప్రకటన లో కోరారు. సీఎం కేసీఆర్ దళితులను సీఎం చేస్తానని మేసం చేసినట్లు దానికి ధీటుగా దళితులను సీఎం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ కి రాష్ట్ర ప్రజలు ఇస్తున్న కృతజ్ఞత అని ,ఇక రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం తథ్యం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గము లో అదం సంతోష్ కుమార్ విజయం తథ్యం అన్నారు.ఈ ఎన్నికలు మేధావులు,విద్యార్థులు, యూత్, అన్ని వర్గాలు కాంగ్రెస్ కు అండగా ఉన్నాయి అని ఇక ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు అమలు చేసి కాంగ్రెస్ తన చిత్తశుద్ధి ని నిరూపించుకుంటుందన్నారు.






# ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' ఎక్స్‌ట్రార్డినరీగా ఉండబోతుంది

**హీరో నితిన్**

టాలెంటెడ్, ఛర్మిస్మేటిక్ హీరో నితిన్ కథానాయకుడిగా వక్కంతం దర్శకత్వంలో శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'. డిసెంబర్ 8న రిలీజ్ అవుతున్న ఈ సినిమా నుంచి శనివారం చిత్ర యూనిట్ 'ఓలే ఓలే పాపాయి..' అనే పాటను రిలీజ్ చేసింది. హేరిస్ జైరాజ్ సంగీత సారథ్యంలో ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియా హేమెస్ పాడారు. కాసర్ల శ్యామ్ పాటను రాశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో... చిత్ర నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ''ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాను స్టార్ట్ చేసి ఏడాదిన్నర అవుతుంది. నితిన్, డైరెక్టర్ వక్కంతం వంశీ ఎంతో కష్టపడ్డారు. టైటిల్‌కి తగ్గట్టు, ప్రేక్షకుల అంచనాలను ధీటుగా సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది. ఈ సినిమా కోసం పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణలకు థాంక్స్'' అన్నారు. దర్శకుడు వక్కంతం వంశీ మాట్లాడుతూ '''ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమా టీజర్, పాటలు, ఇప్పుడు ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నితిన్‌కి స్పెషల్ థాంక్స్ చెప్పాలి. నాతో అడుగడుగునా అండగా నిలబడుతూ నడిచారు. అలాగే నిర్మాత సుధాకర్ రెడ్డిగారికి థాంక్స్. డిసెంబర్ 8న అందరూ థియేటర్స్‌లో కలుద్దాం. సెలబ్రేట్ చేసుకుందాం'' అన్నారు. హీరో నితిన్ మాట్లాడుతూ ''ట్రైలర్ జనాల్లోకి ఎంత బాగా వెళ్లిందనేది వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే తెలుస్తుంది. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' మూవీ ఎక్స్‌ట్రా ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఎక్స్‌ట్రార్డినరీగా ఉండబోతుంది. డిసెంబర్ 8న మూవీ రిలీజ్ అవుతుంది. నా కెరీర్‌లో నేను చేసిన సినిమాల్లో ఇది బెస్ట్ క్యారెక్టర్ అవుతుంది. ఈ క్యారెక్టర్ చేసేటప్పుడు ప్రతిరోజూ ఎంజాయ్ చేశాను. కచ్చితంగా సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని ప్రామిస్ చేస్తున్నాను. డిసెంబర్ 8 నాతో పాటు నా టీమ్‌కి, ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది'' అన్నారు.

# నీలిరంగులో నిహారిక

నిహారిక కొణిదెల.. పరిచయం అవసరం లేదు. మెగా ప్రిన్సెస్‌గా అభిమానులు ఆరాధిస్తారు. నటిగా, యాంకర్ గా, నిర్మాతగా .. ఆల్ రౌండర్ పనితనం కనబరిచిన నిహారిక వ్యక్తిగత జీవితంలో కొన్ని ఎపిసోడ్ల గురించి అభిమానులకు స్పష్టంగా తెలుసు. అదంతా అటుంచితే ఇటీవల తన సోదరుడు వరుణ్ తేజ్ పెళ్లిలో ఎంతో ఆనందంగా తేజోవంతంగా కనిపించింది నీహారిక. పెళ్లి వేడుక ఆద్యంతం సందడి చేస్తూ, ఫోటోషూట్లలో ఎంతో వైభవంగా మైమరిపించింది. ఆ తర్వాత కూడా వరుస ఫోటోషూట్లతో అభిమానుల ముందుకు వస్తోంది. తాజాగా నిహారిక బ్లూ డిజైనర్ ఫ్రాక్ లో తళతళా మెరిసిపోతున్న ఫోటోలను షేర్ చేసింది. ఈ లుక్ లో నిహారిక మునుపటి కంటే స్పెషల్ గా ఉందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్లూ డ్రెస్ పై రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. ఒక అభిమాని.. ``బ్లూ కాదు మేడమ్ .. ఇది చాలా హా*`` అని అన్నాడు. అంత నీలిరంగు లేదు అని కూడా ఒకరు వ్యాఖ్యానించారు. ``వావ్ మీరు స్వర్గం నుండి వచ్చిన మాగ్నోలియా పువ్వులా ఉన్నారు.. బృహస్పతి యురేనస్ మెర్క్యురీ నెప్ట్యూన్.. ప్లూటో తాజే కేర్ హ్యాపీ వీకెండ్`` అని ఒక అభిమాని కవిత అల్లాడు. నిహారిక అందచందాలకు ఫిదా అయిపోయిన ఉపేంద్ర యాదవ్ పిళ్లై అనే యువకుడు సోషల్ మీడియాల్లో ఒక అడుగు ముందుకు వేసి నిహారికను ఆరాధిస్తున్న కవితలు షేర్ చేసాడు. ఏది ఏమైనా నిహారికను తిరిగి ఆరాధించేవారు అంతకంతకు పెరుగుతున్నారు. ఒక అభిమాని అయితే నిహారిక తిరిగి నటించాలని ఎంతో ప్రాధేయపడుతూ అడిగాడు. పలువురు అతడిని అనుసరిస్తూ నిహారిక తిరిగి నటనలోకి రావాలని కోరారు. నిహారిక నటనను విరమించలేదు. అడపాదడపా నటిస్తోంది. అయితే తను సీరియస్ గా నటనా కెరీర్ లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. మునుముందు నిహారిక ఏదైనా పెద్ద తెర ప్రయత్నంతో టచ్ లోకి వస్తుందేమో చూడాలి.



# తొలి రోజే 'అనిమల్' మూవీ రికార్డ్ కలెక్షన్స్‌ను సాధించింది

**దిల్ రాజు**

రణ్‌భీర్ కపూర్, రష్మిక హీరో హీరోయిన్లుగా సందీప్ వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అనిమల్'. డిసెంబర్ 1న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్స్‌ను రాబడుతోంది. ఈ సందర్భంగా ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిన ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. ''2023 మాకెంతో కలిసొచ్చింది. నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్‌గా చేసిన సినిమాలు మంచి విజయాలను సాధించటం ఎంతో హ్యాపీగా ఉంది. ఈ ఏడాది ఇంకా హాయ్ నాన్నను కూడా డిస్ట్రిబ్యూట్ చేయబోతున్నాం. 'అనిమల్' సినిమా విషయానికి వస్తే సినిమా బాగా కనెక్ట్ కావటంతో తొలి రోజున మూవీ రికార్డ్ కలెక్షన్స్‌ను సాధించింది. తెలుగు రాష్ట్రాల్లోనూ తొలి రోజు పదిహేను కోట్ల మేరకు గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక ఈరోజు, రేపు కూడా ఫ్లో ఎక్కువగా ఉంటుంది. దీంతో ఫస్ట్ వీకెండ్‌లో ముప్పై ఐదు నుంచి యాభై కోట్ల రూపాయల వరకు గ్రాస్ మార్క్‌ను 'అనిమల్' సినిమా అందుకుంటుందని అంచనా వేస్తున్నాం. ఈ సక్సెస్‌ను టీమ్ ఎంతో ఎంజాయ్ చేస్తుంది. సినిమా గ్లోబల్ అయ్యిందనటానికి ఇదొక ఎగ్జాంపుల్. మంచి కంటెంట్ ఉంటే ప్రేక్షకులు సినిమాలను చూడటానికి ఏమాత్రం ఆలోచించరని ప్రూవ్ అయ్యింది. ఇది సందీప్ వంగా మేకింగ్ స్టైల్. అనిమల్ తరహా చిత్రాలను నేను కూడా నిర్మిస్తాను. అయితే నేను సినిమాలు చేస్తే బొమ్మరిల్లు స్టైల్లో ఉంటుందని ప్రేక్షకులు భావిస్తున్నారు కాబట్టి. నేను అనిమల్ వంటి సినిమాలు చేయాలంటే ముందుగానే డైరెక్టర్ ఇలాగే తీస్తాడని స్టేట్‌మెంట్ ఇచ్చి మరీ నిర్మిస్తాను. ఇక వచ్చే ఏడాది మా శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో నాలుగు సినిమాలు చేస్తున్నాం. అలాగే దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మూడు సినిమాలు చేస్తున్నాం. మొత్తంగా ఏడు సినిమాలను సరైన సమయంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి ప్లాన్ చేసుకుంటున్నాం. గేమ్ చేంజర్ సినిమా ఇప్పటికే ఎనభై శాతానికి పైగా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. రాజమౌళి, శంకర్, సుకుమార్, సందీప్ వంగా వంటి వారిని టైమ్ అడగకూడదు. శంకర్‌గారు ఆయన ప్లానింగ్ ప్రకారం షూటింగ్ పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. సినిమా చిత్రీకరణ ఫైనల్ స్టేజ్‌లో ఉంది. అంతా పూర్తయిన తర్వాత ఆయన పోస్ట్ ప్రొడక్షన్ సమయం చెప్పే దాన్ని బట్టి రిలీజ్ డేట్ చెబుదాం'' అన్నారు.



# ది అన్‌టోల్డ్ స్టోరీ సిల్క్ స్మితగా చంద్రిక రవి

80, 90వ దశకాల్లో గ్లామరస్ తారగా వెలుగొందారు సిల్క్ స్మిత. గ్లామరస్ పాత్రలు, పాటల్లో మెరిసిన ఆమె పీక్ పీరియడ్‌లో బిగ్గెస్ట్ క్రౌడ్‌పుల్లర్ గా అలరించారు. సిల్క్ స్మిత అసలు పేరు వడ్లపాటి విజయలక్ష్మి. ఆమె జయంతి పురస్కరించుకొని సిల్క్ స్మిత బయోపిక్‌ను అనౌన్స్ చేశారు దర్శకుడు జయరామ్. ఇటీవల 'వీరసింహారెడ్డి' సినిమాలోని స్పెషల్ సాంగ్‌లో అలరించిన చంద్రిక రవి సిల్క్ స్మిత క్యారెక్టర్ చేస్తున్నారు. ఎస్‌టిఆర్‌ఐ సినిమాస్ పై ఎస్ బి విజయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా వి. మహాస్త్రీ అమృతరాజ్ సమర్పిస్తారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించడమే కాకుండా, మేకర్స్ చంద్రిక రవి పాత్రను సిల్క్ స్మితగా పరిచయం చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో అచ్చు సిల్క్ స్మితలానే కనిపించారు చంద్రిక రవి. చీర ధరించి, నుదిటిపై బిందీ, సొగసైన కళ్ళతో గోళ్లు కొరుకుతూ ప్రజెంట్ చేసిన లుక్ లో సిల్క్ స్మితలా ప్రేక్షకులని మురిపించారు చంద్రిక రవి. ఆమె కుటుంబ సభ్యుల ఆశీర్వాదంతో, మేకర్స్ సిల్క్ స్మిత 'ది అన్‌టోల్డ్ స్టోరీ'ని ప్రపంచానికి చెప్పనున్నారు





# వామిక యానిమల్ లుక్ స్టన్నింగ్

మేక తోకకు మేక తోక మేకకు మేక.. మేక తోకా మేక మేక తోక..! తెనాలి రామలింగడు విసిరిన అశుకవితకు అర్థం చెప్పలేక కవి భట్రాజు పారిపోయాడు. ఇక్కడ అందాల నటి వామికా గబ్బి గిరిజన దుస్తులలో మెరిసిపోయింది. ఈ దుస్తులకు ఒక ప్రత్యేకత ఉంది. ఇందులో ఒక మేక ఉంది. అయితే అది అడివి మేక. దాని కొమ్ములు భీకరంగా ఉన్నాయి. అయితే ఈ అడివి మేకను ఒక్క క్షణంలో కనిపెట్టేయగలరా? వామికా గబ్బి ఫ్యాషన్ సెన్స్ చర్చనీయాంశంగా మారింది. చూడటానికి విలాసవంతమైన దుస్తులలో అమాయక జంతువులకు హాని కలిగించకూడదనే సందేశాన్ని మిళితం చేసింది. ''క్రూరత్వం లేని అపరాధ రహితమైన' అని కూడా ఈ రైజింగ్ స్టార్ సెన్స్ ఆఫ్ థింకింగ్ ఆలోచింపజేస్తోంది. ఇటీవలి మ్యాగజైన్ కవర్ షూట్‌లో వామికా ఇలా కనిపించింది. నైతిక ఫ్యాషన్ విధానంపై తన నిబద్ధతను వామిక ఇలా ప్రదర్శించింది. ఈ ఎంపిక అమాయక జీవులకు హాని కలిగించకుండా క్లాసిక్ పాతకాలపు వస్త్రాలను ప్రదర్శించగల శక్తివంతమైన సందేశాన్ని ఇవ్వడమేనని అంగీకరించాలి. ఇలాంటి ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌ను రూపొందించడంలో జంతువులకు ఎటువంటి హాని జరగలేదు అనే శీర్షికతో వామిక గర్వంగా ఈ ఫోటోలను షేర్ చేసింది. ఆధునిక యుగంలో సాంస్కృతిక అంశాలను మేళవించే ఫ్యాషన్‌ను వామికా గబ్బి ప్రోత్సహించడం ప్రశంసనీయమైన చర్య. జంతువులకు హాని కలిగించని ఫ్యాషన్ వస్తువులను ఎంచుకోవడం నైతిక సూత్రాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా పర్యావరణం జీవులపై ఒకరి ఎంపికల ప్రభావం గురించి అవగాహన పెంచే ప్రయత్నంగా భావించాలి. ఇలాంటి విలువలు ఎక్కువగా ప్రాముఖ్యతను పొందుతున్న పరిశ్రమలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఫ్యాషన్ అపరాధ రహితంగా ఉంటుందని నిరూపించినందుకు వామికపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఐఎండిబి టాప్ 10 లిస్ట్ లో చోటు సంపాదించిన వామిక గబ్బి కెరీర్ ఈ ఏడాది దేదీప్యమానంగా వెలుగుతోంది.

# 'పిండం' ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుంది

**: నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి**

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలలో వేగం పెంచింది. శనివారం నాడు నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి విలేఖర్లతో ముచ్చటించి చిత్ర విశేషాలను పంచుకున్నారు. నా పేరు యశ్వంత్. నాకు యూఎస్ లో ఐటీ కంపెనీలు ఉన్నాయి. ఎప్పటినుంచో సినిమా చేయాలని ఉంది. ఓ మంచి కథతో సినిమా చేద్దామని ఇండియాకి వచ్చాము. మొదట వేరే కథ చేద్దామనుకున్నాం. అయితే దర్శకుడికి అనుకోకుండా ఈ కథ ఆలోచన వచ్చింది. వారం రోజుల్లోనే కథ పూర్తి చేసి, పిండం అనే టైటిల్ చెప్పారు. మీ అందరి లాగానే మేము కూడా మొదట టైటిల్ విని ఆశ్చర్యపోయాము. అయితే ఒక జీవి జన్మించాలంటే పిండం నుంచే రావాలి. మరణం తర్వాత పిండమే పెడతారు. జననంలోనూ, మరణంలోనూ ఉంటుంది కాబట్టి పిండం టైటిల్ పెట్టడంలో తప్పేముంది? సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులకి కూడా మనం ఈ టైటిల్ ఎందుకు పెట్టామో అర్థమవుతుందని దర్శకుడు చెప్పారు. కథ ఓకే అనుకున్నాక పనులన్నీ చకచకా జరిగిపోయాయి. జూన్ లో షూటింగ్ ప్రారంభమైంది. సెప్టెంబర్ కి షూటింగ్ పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టాము. దర్శకుడు నాకు మంచి స్నేహితుడు. వ్యాపారాల్లో కూడా భాగస్వామిగా ఉన్నాడు. అతను మంచి బిజినెస్ మేన్, అలాగే మంచి దర్శకుడు కూడా. 201415 సమయంలో నాకు పరిచయమయ్యాడు. అప్పటి నుంచే కథలు రాసుకునేవాడు. ఎప్పటికైనా దర్శకుడు అవ్వాలని చెప్పేవాడు. ఏళ్ళు గడుస్తున్నా అదే పట్టుదలతో ఉన్నాడు. మొదట సిద్ధు జొన్నలగడ్డతో ఓ క్రైమ్ కామెడీ సినిమాని డల్లాస్ లో చేయాలని సన్నాహాలు చేశాము. కానీ అదే సమయంలో కోవిడ్ రావడంతో వాయిదా పడింది. ఆ తర్వాత అందరూ ఇతర ప్రాజెక్ట్ లతో బిజీ అయ్యారు. అప్పుడు వేరే సినిమా చేద్దాం అనుకున్నప్పుడు, అతికొద్ది సమయంలోనే దర్శకుడు ఈ పిండం కథని రాశాడు. ఇది చాలా అద్భుతమైన కథ. ఇది ప్రస్తుతం, 1990 లలో, 1930 లలో ఇలా మూడు కాలాలలో జరిగే కథ. ఇది మా మొదటి సినిమా అయినప్పటికీ ఇండియాలోనూ, ఓవర్సీస్ లోనూ భారీగానే విడుదల చేస్తున్నాం. ఈ సినిమా మిగతా హారర్ చిత్రాలతో పోలిస్తే, ఇది భిన్నంగా ఉంటుంది. ఈ తరహాలో సినిమా రావడం ఇదే మొదటిసారి. ఈ సినిమాకి పిండం టైటిలే సరైనది. దాని చుట్టూనే కథ తిరుగుతుంది. సహజంగా ఉంటుంది చిత్రం. ప్రేక్షకులకు ఈ సినిమా ఖచ్చితంగా నచ్చుతుంది. మేము కేవలం ఒక్క సినిమా తీయడానికి పరిశ్రమకు రాలేదు. దీని తర్వాత వరుసగా మరిన్ని విభిన్న చిత్రాలు చేస్తాం. సినిమా మేము అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది. దర్శకుడు మాకు చెప్పిన దానికంటే తక్కువ రోజుల్లోనే పూర్తి చేసి, మంచి అవుట్ పుట్ ఇచ్చారు.

